RNI NO:APTEL /2023/90201

రాజధాని

తెలుగు దినపత్రిక

వాయిస్

web : www.rajadhanivoice.in rajadhanivoicedaily@gmail.com

రాజధాని వాయిస్ TELUGU DAILY

విలేఖరులు కావలెను

రాజధాని వాయిస్ తెలుగు దినపత్రికలో కోనసాగుటకు

గుంటూరు,పల్నాడు,జిల్లాలలో స్టాఫర్లు

నియోజకవర్గాలకు ఇంచార్జులు మరియు

మండలాల వారిగా విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించగలరు.

9030343195

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

సంపుటి : 02 | సంచిక : 347 | 07 శనివారం నవంబర్ 2026 | ఎడిటర్ : పాగళ్ల పూర్ణచంద్రరావు | పేజీలు : 4 | వెల : రూ.1/-

వరద ఉధృతిని పరిశీలించిన సీఎం చంద్రబాబు

- జిల్లేల్లమూడి వంతెన వద్ద పరిస్థితుల సమీక్ష
- స్థానికులు, ప్రజాప్రతినిధులతో ముఖ్యమంత్రి చర్చ
- రేటూరులో నీట మునిగిన వరి పొలాల పరిశీలన
- రైతులతో కలిసి పొలాల్లోకి వెళ్లిన చంద్రబాబు



బాపట్ల, రాజధాని వాయిస్ : తుపాన్ల వల్ల కోస్తా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మురసు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం సీఎం.. ఏరియల్ సర్వే నిర్వహించారు. బాపట్ల, గుంటూరు జిల్లాల పర్యటనకు వెళ్తున్న సమయంలో హెలికాప్టర్ ద్వారా పంట నష్టాన్ని పరిశీలించారు. హెలికాప్టర్‌లో సూర్యలంక ఎయిర్ ఫోర్స్ స్టేషన్లో దిగి.. అక్కడి నుంచి రోడ్డు మార్గాన బాపట్ల మండలం జిల్లెలమూడి వంతెన వద్దకు చేరుకున్నారు. మురసు తుపానుకు గండ్లు పడిన డ్రెయిన్‌ను పరిశీలించి.. నీటిపారుదలశాఖ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అక్కడి నుంచి గుంటూరు జిల్లా కాకుమాను మండలం రేటూరు గ్రామానికి చేరుకుని దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. డ్రెయిన్లకు గండ్లు పడిన కారణంగా నీట మునిగిన వరి పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. "తుపాను కారణంగా గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల రైతులు తీవ్రంగా నష్టపోయారు. నష్టం తగ్గించేందుకు ముందు జాగ్రత్తలు తీసుకున్నాం. పంటల బీమా కట్టాలని ప్రతి రైతును కోరుతున్నాం. మొన్నటి వరకు ఎల్‌నినోతో ఇబ్బందులు.. ఇప్పుడు తుపాన్లు దెబ్బతీశాయి. వరుసగా రెండు తుపాన్లు రావడం చరిత్రలో మొదటి సారి. అర్నబ్, మురసు వల్ల సంభవించిన నష్టాన్ని పూర్తి స్థాయిలో అంచనా వేస్తున్నాం. తుపాన్ల ప్రభావితంపై కేంద్రానికి ఎప్పటికప్పుడు సమాచారం అందించాం.. ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నారు. - మిగతా 2లో..

తుఫాను బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- నిడదవోలులో ముంపు ప్రాంతాలను పరిశీలించిన మంత్రి దుర్గేష్
- ఇందిరానగర్, తీరుగూడెంలో బాధితులకు పరామర్శ
- పరిస్థితులు చక్కబడే వరకు భోజన వసతులు కల్పించాలని ఆదేశం
- ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగనివ్వమని భరోసా



నిడదవోలు, నవంబర్ 6 రాజధాని వాయిస్ : మురసు తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు నీటమునిగిన ప్రాంతాల్లో మంత్రి కందుల దుర్గేష్ పర్యటించి బాధితులను పరామర్శించారు. నిడదవోలు పట్టణంలోని ఇందిరానగర్, 21వ వార్డులో దానమ్మ తల్లి ఆలయ పరిసర ప్రాంతా లతో పాటు 18వ వార్డులోని తీరుగూడెంలో పర్యటించి - మిగతా 2లో..



బాలిక ధైర్యానికి ఆనంద్ మహీంద్రా అండ! 2

నెల్లూరు అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం అండ!

- మేయర్ రూప్‌కుమార్ యాదవ్‌కు మంత్రి అన్నం రామనారాయణరెడ్డి అభినందనలు
- విజేత కార్పొరేటర్లకు శుభాకాంక్షలు
- నగర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ
- మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమివ్వాలని సూచన



2



2

షాకింగ్ కామెంట్స్

పరిషత్ ఎన్నికల్లో 70.72శాతం పోలింగ్: ఎస్ఈసీ



అమరావతి, రాజధాని వాయిస్ : ఏపీలో నిన్న జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో 70.72శాతం పోలింగ్ నమోదైనట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ జరగ్గా.. తుది పోలింగ్ శాతాన్ని ఎస్ఈసీ ఇవాళ ప్రకటించింది. విశాఖ జిల్లాలో నాలుగు జడ్పీటీసీ స్థానాలు ఉండగా.. అత్యధికంగా 82.51శాతం, అత్యల్పంగా అల్లూరి జిల్లాలో 62.01 శాతం పోలింగ్ నమోదైంది. శ్రీకాకుళం జిల్లాలో 65.51, అనకాపల్లి 75.58, అనంతపురం 64.38, అన్నమయ్య 69.19, చిత్తూరు 76.30, బాపట్ల 67.47, కృష్ణా జిల్లా 73.21, కోనసీమ జిల్లాలో 66.33 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

విద్యార్థిని గోపిక కుడిచేయి శస్త్రచికిత్స సక్సెస్: మంత్రి సవిత



అనంతపురం రాజధాని వాయిస్ : అనంతపురం జిల్లా రాప్తాడు ఉన్మాది దాడిలో గాయపడ్డ విద్యార్థిని గోపిక కోలుకుంటోందని ఆంధ్రప్రదేశ్ మంత్రి సవిత పేర్కొన్నారు. మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గోపికను మంత్రి శుక్రవారం పరామర్శించారు. తనకు మెరుగైన వైద్యం అందించడంలో ప్రత్యేకంగా కృషి చేసిన మంత్రి లోకేశ్‌కు గోపిక కృతజ్ఞతలు తెలిపారని అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి సవిత మాట్లాడారు. తనకు మెరుగైన వైద్యం అందుతోందని గోపిక సంతోషం వ్యక్తం చేసిందని తెలిపారు.

మంత్రి లోకేశ్.. గోపిక ఆరోగ్యం గురించి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు

తనను కాపాడిన స్నేహితురాలు ఎలా ఉందని గోపిక అడిగారని మంత్రి చెప్పుకొచ్చారు. గోపిక కుడిచేయి శస్త్రచికిత్స చేశారని, ఆపరేషన్ సక్సెస్ అయిందని వైద్యులు చెప్పారని అన్నారు. మంత్రి లోకేశ్.. గోపికను సొంత బిడ్డలాగా భావించి నిరంతరం ఆమె ఆరోగ్యం గురించి పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ అధికారులను ఆస్పత్రి వద్ద ఉంచి వారికి కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు.**జగన్ నైజం ఏంటో ప్రజలకు బాగా తెలుసు..**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయం చేయాల్సిన చోట చేయాలని మంత్రి సవిత హితవు పలికారు. జగన్ నైజం ఏంటో ప్రజలకు బాగా తెలుసు అని చెప్పారు. ప్రజలంతా నిందితుడిని హతమార్చాలని కోరుకుంటుంటే... వైసీపీ కాపాడాలని చూస్తోందని ధ్వజమెత్తారు. నిందితుడు హేమంత్‌ను కాపాడేందుకు న్యాయస్థానంలో పిల్ వేశారని చెప్పారు. చట్టం చేయాల్సిన పని చేస్తోందని.. పోలీసులపై అతను దాడి చేయడంతోనే కాల్పులు జరిపారని మంత్రి పేర్కొన్నారు.

వైద్యుడిపై సినీ నటుల దాడి కేసులో ట్విస్ట్!



వైద్యం పేరుతో ఓ వైద్యుడిని తమ ఫ్లాట్‌కు రప్పించిన నటులు ఆయన్నుంచి రూ.3.5లక్షల విలువైన వస్తువులు దోచుకున్నట్లుగా నమోదైన కేసు కీలక మలుపు తిరిగింది. సదరు వైద్యుడిపై పోలీసులు అత్యాచారం కేసు నమోదు చేశారు. డాక్టర్ తనకు మత్తుమందు ఇచ్చి లైంగికంగా వేధించారని నటి బంధువు ఆరోపించడంతో ఈ కేసు నమోదైంది. వైద్యం కోసం ఫ్లాట్‌కు పిలిస్తే.. ఈ దారుణానికి ఒడిగట్టాడని బాధితురాలు పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం.. నటి అతుల్య చంద్ర బంధువుకు ఆరోగ్యం బాగాలేకపోవడంతో ఇంటి వద్దే వైద్యం - మిగతా 2లో..



బాలిక ధైర్యానికి ఆనంద్ మహీంద్రా అండ


- రాప్తాడు ఘటనలో లక్ష్మి సాహసానికి ప్రశంసలు -

- స్నేహితురాలిని కాపాడేందుకు ప్రాణాలకు తెగించిన బాలిక

- లక్ష్మి చదువు ఖర్చులన్నీ భరిస్తానని ఆనంద్ మహీంద్రా హామీ

- నిర్ణయంపై కృతజ్ఞతలు తెలిపిన మంత్రి నారా లోకేశ్





అనంతపురం, రాజధాని వాయిస్ ఆపదలో ఉన్న స్నేహితురాలిని కాపాడేందుకు ప్రాణాలకు తెగించి పోరాడిన రాప్తాడు బాలిక లక్ష్మికి ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా అండగా నిలిచారు. ఆమె చదువుకు అయ్యే పూర్తి ఖర్చులను భరిస్తానని హామీ ఇచ్చారు. అనంతపురం జిల్లా రాప్తాడులోని ఓ పాఠశాలలోకి చొరబడిన హేమంత్ అనే వ్యక్తి గోపిక అనే విద్యార్థినిపై రంపంతో దాడి చేయడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈ సమయంలో తన స్నేహితురాలిని రక్షించేందుకు లక్ష్మి ఏమాత్రం వెనుకడుగు వేయకుండా నిందితుడిని అడ్డుకునే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో ఆమె కూడా తీవ్రంగా గాయపడింది. ఇద్దరు బాలికలు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రాణాలకు ముప్పు ఉందని తెలిసినా స్నేహితురాలిని కాపాడేందుకు లక్ష్మి చూపిన తెగువ పలువురిని కదిలించింది.లక్ష్మి సాహసాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ప్రత్యేకంగా ప్రశంసించారు. వీరులు కొన్నిసార్లు పాఠశాల దుస్తుల్లోనూ కనిపిస్తారని పేర్కొంటూ ఆమె ధైర్యసాహసాలను కొనియాడారు. సాధారణ విద్యార్థినిగా పాఠశాలకు వెళ్లిన బాలిక, ఆపద సమయంలో అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించిందని ప్రశంసించారు. స్నేహితురాలి ప్రాణాలను కాపాడేందుకు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముందుకు రావడం గొప్ప విషయమని పలువురు అభిప్రాయపడుతున్నారు. లక్ష్మి చూపిన తెగువ బాలలలో ఉండాల్సిన మానవత్వం, స్నేహభావం, ఆపదలో ఒకరికొకరు అండగా నిలవాలనే స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచింది.మరోవైపు లక్ష్మి కుటుంబ ఆర్థిక పరిస్థితిపై సామాజిక మాధ్యమాల్లో చర్చ మొదలైంది. ఆమె కుటుంబం తీవ్ర పేదరికంలో ఉందని, నివసిస్తున్న ఇల్లు కూడా శిథిలావస్థకు చేరుకుందని ఓ నెటిజన్ సామాజిక మాధ్యమ వేదిక ద్వారా ఆనంద్ మహీంద్రా దృష్టికి తీసుకెళ్లారు. స్నేహితురాలి కోసం ప్రాణాలకు తెగించిన బాలికకు సమాజం అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఆ సందేశంలో పేర్కొన్నారు. ఆమె కుటుంబ పరిస్థితులను వివరించడంతోపాటు భవిష్యత్తులో లక్ష్మి చదువుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురుకాకుండా సహాయం చేయాలని కోరారు. ఈ విషయాన్ని పరిశీలించిన ఆనంద్ మహీంద్రా సానుకూలంగా స్పందించారు.లక్ష్మి చదువుకు అవసరమైన పూర్తి ఆర్థిక సహాయాన్ని అందిస్తానని ఆనంద్ మహీంద్రా హామీ ఇవ్వడం విశేషంగా మారింది. పేదరికం కారణంగా ఆమె విద్యాభ్యాసం మధ్యలో ఆగిపోకుండా అవసరమైన తోడ్పాటు అందిస్తాననే ఆయన నిర్ణయం పట్ల సామాజిక మాధ్యమాల్లో ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఆపద సమయంలో అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించిన బాలికకు భవిష్యత్తులోనూ మంచి అవకాశాలు కల్పించేందుకు ఈ సహాయం ఉపయోగపడనుంది. ప్రతిభ, ధైర్యం ఉన్న చిన్నారులను ఆర్థిక పరిస్థితులు అడ్డుకోకూడదనే సందేశాన్ని ఈ నిర్ణయం చాటుతోందని పలువురు పేర్కొంటున్నారు.ఆనంద్ మహీంద్రా తీసుకున్న నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో ఉన్న బాలికకు అండగా నిలవడంతోపాటు ఆమె విద్యాభ్యాసానికి సహాయం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. రాప్తాడు ఘటనలో గాయపడిన ఇద్దరు బాలికలు త్వరగా కోలుకోవాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు. ముఖ్యంగా లక్ష్మి ధైర్యసాహసాలు సమాజానికి స్ఫూర్తిగా నిలిచాయని, చిన్నారుల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం, తోటి వారి పట్ల బాధ్యతాభావం పెంపొందించాల్సిన అవసరాన్ని ఈ ఘటన గుర్తుచేస్తోందని అభిప్రాయపడుతున్నారు. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు సమాజం, దాతలు అండగా నిలిస్తే పిల్లల భవిష్యత్తుకు భరోసా కలుగుతుందని ఈ పరిణామం మరోసారి చాటిచెప్పింది.

నెల్లూరు అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం అండ!



నెల్లూరు, రాజధాని వాయిస్ నెల్లూరు నగర మేయర్‌గా ఘన విజయం సాధించిన రూప్‌కుమార్ యాదవ్‌తోపాటు వివిధ డివిజన్ల లో విజయం సాధించిన కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు మంత్రి అన్నం రామనారా యణరె డ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారందరికీ మంత్రి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు అందజేశారు. ప్రజలు యువ నాయకత్వంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఎన్నికల్లో సాధించిన విజయాన్ని పదవులుగా కాకుండా ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావించాలని సూచించారు. ప్రజలు ఆశించిన అభివృద్ధి ఫలాలను అందించేందుకు నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతి నిధులు అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. నెల్లూరు నగర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వం, మంత్రి నారా లోకేశ్ ప్రోత్సాహం ఎంతో దోహదపడతాయని అన్నం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం నగర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. యువ నాయకత్వం సమర్థవంతంగా పనిచేస్తే నగరాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపై దృష్టి సారించాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా నగర ప్రజల అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా తాగునీటి సమస్య పరిష్కారం, పారిశుధ్య నిర్వహణ, అంతర్గత రహదారుల అభివృద్ధి వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాలని, అభివృద్ధి కార్యక్రమాల అమలులో జాప్యం లేకుండా చూడాలని పేర్కొన్నారు. నగర పరిశుభ్రత, తాగునీటి సరఫరా, రహదారుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు.నెల్లూరు నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు మేయర్, కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు సమన్వయ ంతో పనిచేయాలని అన్నం రామనారాయణరెడ్డి ఆకాంక్షించారు. వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా నగర ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. అభివృద్ధి పనుల విషయంలో అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. ప్రతి డివిజన్‌కు సమాన ప్రాధాన్యం కల్పిస్తూ ప్రజలకు అవసరమైన సదుపాయాలు అందించేందుకు కృషి చేయాలని తెలిపారు.

పలాస అభివృద్ధికి సంపూర్ణ సహకారం



పలాస,రాజధాని వాయిస్ పలాస--కాశీబుగ్గ పురపాలక సంఘ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, కూటమి చారిత్రాత్మక విజయాన్ని సాధించడం ప్రజలు తమపై ఉంచిన అపారమైన విశ్వాసానికి నిదర్శనమని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల అంకితభావం, నిరంతర శ్రమ ఈ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో చైర్‌పర్సన్‌గా ఎన్నికైన వజ్జ గంగా భవానితో పాటు విజయం సాధించిన 31 మంది కూటమి కౌన్సిలర్లకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. నిమ్మాడలోని తన శిబిర కార్యాలయంలో వారిని కలుసుకుని శుభాకాంక్షలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన వెన్నెముక అని అచ్చెన్నాయుడు అన్నారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పార్టీ జెండాను భుజాన మోస్తూ ప్రజల్లో ఉంటూ పనిచేసిన ప్రతి కార్యకర్త కష్టానికి ఈ విజయం తగిన ప్రతిఫలమని పేర్కొన్నారు. పార్టీ కోసం నిస్వార్థంగా శ్రమించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవం కల్పించడం తమ సంప్రదా యమని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో నాయకులు, కార్యకర్తలు చూపిన పట్టుదల, సమష్టి కృషి ప్రజల్లో పార్టీ పట్ల ఉన్న నమ్మకాన్ని మరింత బలపరిచాయని తెలిపారు.ఎన్నికల్లో ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నూతన ప్రజాప్రతినిధులు పెద్ద బాధ్యత గా భావించాలని మంత్రి సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరిం చేందుకు కృషి చేయాలని కోరారు. పదవులు బాధ్యతతో కూడుకు న్నవని, ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసినప్పుడే ఎన్నికల విజయానికి సార్థకత చేకూరుతుందని పేర్కొన్నారు. కూటమి నాయకులు సమన్వయంతో ముందుకు సాగుతూ పట్టణ ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.పలాస--కాశీబుగ్గ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని అచ్చెన్నాయుడు వెల్లడించారు. తాగునీటి సరఫరా, పారిశుధ్యం, రహదారులు, మురుగునీటి కాలువల వ్యవస్థతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి తక్షణ పరిష్కారాలు చూపాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణంలోని ప్రతి ప్రాంతానికి అభివృద్ధి ఫలాలు అందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. పలాస పట్టణ సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. వ్యక్తిగతంగా కూడా తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు. ఎన్నికల్లో లభించిన ప్రజా మద్దతును అభివృద్ధి పనుల ద్వారా నిలబెట్టుకోవాలని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పనిచేయా లని విజయం సాధించిన కౌన్సిలర్లకు సూచించారు. పలాస--కాశీబుగ్గను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నాయ కులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

తుఫాను బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

వరద పరిస్థితులను పరిశీలించారు. వర్షపు నీటితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ధైర్యం చెబుతూ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. భారీ వర్షాల కారణంగా నివాస ప్రాంతాల్లోకి నీరు చేరడంతో ప్రజలు ఎదుర్కొం టున్న ఇబ్బందులను మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇళ్ల పరిసరాల్లో నిలిచిన నీరు, ప్రజల రాకపోకలకు ఎదురవుతున్న ఆటంకాలు, తక్షణ సహాయం అవసరమైన కుటుంబాల పరిస్థితు లను తెలుసుకున్నారు. బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి చేరుకునే వరకు ప్రభు త్వం సహాయక చర్యలు కొనసాగిస్తుందని తెలిపారు.ఈ సందర్భ ంగా సంబంధిత అధికారులతో మంత్రి మాట్లాడి సహాయక చర్యల పై ఆదేశాలు జారీ చేశారు. ముంపు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన భోజన వసతు లు కల్పించాలని సూచించారు. పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు బాధితులకు నిరంతర సహాయం అందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇళ్ల నుంచి బయటకు రావాల్సిన పరిస్థితి ఎదురైన కుటుంబాలకు అవసరమైన సదుపాయాలు కల్పించడంలో అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. వర్షాలు తగ్గినప్పటికీ ముంపు ప్రాంతాల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రజలకు తాగునీరు, ఆహారం, ఇతర అత్యవసర సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ బాధితుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పేర్కొన్నారు. ఎక్కడైనా సహాయం అవసరమైతే వెంటనే స్పందించాలని ఆదేశించారు.ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలను ఆదుకోవడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని కందుల దుర్గేష్ పేర్కొన్నారు. తుఫాను ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి కుటుంబానికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు అధికారులు క్షేత్రస్థాయిలో అందు బాటులో ఉండాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మరోసారి భరోసా కల్పించారు.

వరద ఉద్ధృతిని పరిశీలించిన సీఎం చంద్రబాబు

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో చివరి వ్యక్తికి సాయం అందేంత వరకూ పని చేస్తాం. నల్లమడ డ్రైన్ సమస్యకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తాం. వైకాపా ప్రభుత్వం వల్ల రాష్ట్రంలో పెద్ద ఎత్తున విధ్వంసం జరిగింది. గత పాలనలో తుపాన్లు వస్తే రెడ్ కార్పెట్ వేయించుకుని పర్యటనలు చేసి...పరామర్శించారు. ఎన్నికల కంటే.. ప్రజా సమస్యలే ముఖ్యమని భావించి తుపాన్ల సమయంలో పనిచేశాం. కొందరు ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టడమే పనిగా పెట్టుకున్నారు. పరిషత్ ఎన్నికల ఫలితాలు వచ్చాక.. అన్ని విషయాలు మాట్లాడతాం. తీర ప్రాంతాలను తుపాన్లు దెబ్బతీస్తే... రాయలసీమ ప్రాంతాన్ని ఎల్‌నినో ఇబ్బంది పెట్టింది. రాయలసీమలో కూడా కరవును అధ్యయనం చేసేందుకు కేంద్ర బృందాలు పర్యటించాయి. తీర ప్రాంతంలో నీళ్లు వృథాగా సముద్రంలోకి పోతుంటే... రాయలసీమ ప్రాంతం నీటి కొరతను ఎదుర్కొంటోంది. అందుకే నీటి భద్రతకు.. సమర్థ నీటి నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం" అని సీఎం వివరించారు.

వైద్యుడిపై సినీ నటుల దాడి కేసులో ట్విస్ట్!

అందేలా ఆమె ఏర్పాట్లు చేశారు. కొచ్చిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రాక్టీస్ చేస్తున్న వైద్యుడు ఫ్లాట్‌కు వచ్చి చికిత్స అందించేవారు. అలా వచ్చిన సమయంలో వైద్యుడు తనకు మత్తు మందు ఇచ్చి లైంగికంగా వేధించాడని బాధితురాలు ఇటీవల నటికి చెప్పింది. దీంతో ఆమె తన స్నేహితులు, నటుడు-నిర్మాత బిబిన్ పెరుంబిల్లితో కలిసి వైద్యుడికి తగిన బుద్ధి చెప్పాలని నిర్ణయించుకున్నారు. ప్లాన్ ప్రకారం అత్యవసరంగా చికిత్స అందించాల్సిందిగా ఫోన్ చేసి, ఫ్లాట్‌కు రప్పించారు. వైద్యుడు వచ్చిన వెంటనే అందరూ ఒక్కసారిగా అతడిని చుట్టుముట్టి దాడి చేశారు. బాధితురాలికి రూ.25లక్షలు చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకొని వదిలేశారు. అనంతరం పోలీసులను ఆశ్రయించిన వైద్యుడు.. నటులు, వారి సన్నిహితులు తనను ఫ్లాట్‌లో బంధించి దాడి చేశారని ఆరోపించారు. తన నుంచి రూ.3.5 లక్షల విలువైన వస్తువులు లాక్కున్నారని పేర్కొన్నారు. దీనిపై ఫిర్యాదు చేస్తే అత్యాచారానికి పాల్పడినట్లు కేసు పెడతామని బెదిరించారన్నారు. దీంతో పోలీసులు పలు కోణాల్లో ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

అన్న హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

తిరుపతి, రాజధాని వాయిస్ అన్నను హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ గూడూరులోని ఏడో అదనపు జిల్లా న్యాయస్థానం తీర్పు వెలువరించింది. 2017లో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి విచారణ పూర్తిచేసిన న్యాయస్థానం నిందితుడిని దోషిగా నిర్ధారించింది. జీవిత ఖైదుతో పాటు రూ.15 వేల జరిమానా చెల్లించాలని ఆదేశించింది. పాత కక్షలు, కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లు పోలీసుల విచారాల ద్వారా వెల్లడైంది. కుటుంబ సభ్యుల మధ్య గత కొంతకాలంగా విభేదాలు, పాత కక్షలు కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో 2017లో నిందితుడు తన అన్నపై కర్రతో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన బాధితుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన అప్పట్లో స్థానికంగా కలకలం రేపింది. కుటుంబ కలహాలు హింసాత్మకంగా మారి హత్యకు దారితీ యడం తీవ్ర చర్చనీయాంశమైంది.ఘటనపై కేసు నమోదు చేసిన పోలీ సులు దర్యాప్తు చేపట్టారు. హత్యకు దారితీసిన పరిస్థితులు, నిందితుడి పాత్రకు సంబంధించిన వివరాలను సేకరించి న్యాయస్థానంలో ఆధారాలు సమర్పించారు. దర్యాప్తులో సేకరించిన సాక్ష్యాలు, విచారణ సందర్భంగా వెల్లడైన అంశాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితు డిపై నేరం రుజువైనట్లు నిర్ధారించింది. విచారణ అనంతరం గూడూరు ఏడో అదనపు జిల్లా న్యాయస్థానం నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పు ఇచ్చింది. అంతేకాకుండా రూ.15 వేల జరిమానా కూడా విధించి ంది. కుటుంబంలో ఏర్పడిన విభేదాలు, పాత కక్షలు ఎంతటి విషాదానికి



దారితీయగలవో ఈ ఘటన తెలియజేస్తోంది. నేరానికి పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఈ తీర్పు మరోసారి స్పష్టం చేసింది.న్యాయస్థానం తీర్పుతో 2017లో నమోదైన హత్య కేసులో విచారణ ప్రక్రియ ముగింపు దశకు చేరింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు, న్యాయస్థానంలో సమర్పించిన ఆధారాల ఆధారంగా శిక్ష ఖరారైంది.

పదే పదే అవమానించడంతోనే వైసీపీ నుంచి బయటకు వచ్చా: విజయసాయిరెడ్డి

తాడేపల్లి, రాజధాని వాయిస్ వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్‌ను తానుగా వదలివెళ్లలేదని, ఆ పార్టీ నుంచి తనను బయటకు గెంటేశారని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం తాడేపల్లిలో మీడియాతో విజయసాయిరెడ్డి మాట్లాడారు. ఉద్దేశపూ ర్వకంగా పొమ్మనకుండా పొగబెట్టి, పదే పదే అవమానించడం వల్లే తాను బయటకు రావాల్సి వచ్చిందని తెలిపారు. సుమారు 70కు పైగా ఆయా ఘటనల్లో తనను అవమానించారని, ఇక భరించలేనటువంటి పరిస్థితుల్లోనే వైసీపీకి రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నానని పేర్కొన్నారు.

వైఎస్ ఏనాడూ అవమానించలేదు..

దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కానీ, ఆయన తండ్రి రాజారెడ్డి కానీ తనను ఏనాడూ అవమానించలేదని విజయసా యిరెడ్డి వ్యాఖ్యానించారు. కేవలం జగన్ రెడ్డి పాలనలోనే, ఇతరులు చెప్పే మాటలు విని తనను అవమానించారని అన్నారు. జగన్ కూడా అప్పుడప్పుడు తనను అవమానించారని చెప్పారు. ఎవరూ ఇన్ని అవమానాలు భరించకూడదన్నారు. స్థానిక ఎన్నికల్లో గుంటూ రు, ప్రకాశం, అనంతపురం సహా రాయలసీమ జిల్లాల్లో జరిగిన ఘటనలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటివని చెప్పుకొచ్చారు.**నా పార్టీలో ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవం..**

అలాగే, నూతన పార్టీ ఏర్పాట్లపై విజయసాయిరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈనెల 11వ తేదీన తమ పార్టీ ఆవిర్భావానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. అన్నివర్గాలకు చెందిన నేతలు తమ పార్టీలోకి వస్తున్నారని పేర్కొన్నారు. కొత్తగా తాను పెట్టబోయే పార్టీలో ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవం ఉంటుందని, అందరికీ సముచి త స్థానం కల్పిస్తామని మాటిచ్చారు. కొత్త పార్టీని పూర్తిగా ప్రజాస్వా మ్యబద్ధంగా ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. తమ పార్టీలో మరో ఇద్దరు నేతలు చేరారని ప్రకటించారు. విశ్వహిందూ పరిషత్ నాయకులు సుమతిరెడ్డి, దళిత సంఘాల నేత బోణి గణేశ్ తమ పార్టీలో చేరారని చెప్పుకొచ్చారు. రాష్ట్రాన్ని రెండు కుటుంబాల చేతుల్లోనే పెట్టకూడదని అన్నారు. తమ పార్టీలో యువతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని మాటిచ్చారు. నిరంకుశత్వ పాలన చేయకుండా తమ పార్టీ విధానం ఉంటుందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో చాలామంది తమ పార్టీలోకి రాబోతున్నారని తెలిపారు. రాష్ట్రంలో మూడో ప్రత్యామ్నాయం గా తమ పార్టీ ఎదగబోతుందని విజయసాయిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

వరద బాధితులకు మంత్రి కందుల దుర్గేష్ భరోసా



నిడదవోలు,రాజధాని వాయిస్ మురసు తుఫాన్ ప్రభావంతో ముంపునకు గురైన నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో మంత్రి కందుల దుర్గేష్ పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. తుఫాన్ కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బాధితులకు ధైర్యం చెప్పారు.అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని మంత్రి సందర్శించారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న వరద బాధితులతో మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. గ్రామంలో నెలకొన్న పరిస్థితులు, పునరావాస కేంద్రంలో అందుతున్న సదుపాయాల గురించి అడిగి వివరాలు సేకరించారు. బాధితుల అవసరాలకు అనుగుణంగా సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులకు మంత్రి స్వయంగా భోజనాలు వడ్డించారు. కష్టకాలంలో ప్రభుత్వం తమకు అండగా ఉందనే భరోసా కల్పిస్తూ వారితో ఆప్యాయంగా మాట్లాడారు. బాధితులకు అందించే ఆహారం నాణ్యంగా ఉండాలని, తాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. చిన్నారులు, వృద్ధులు, మహిళల అవసరాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న వారందరికీ నిరంతరం అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉంచాలని మంత్రి స్పష్టం చేశారు.

ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

- లెక్కింపు ఏర్పాట్లపై హరేంధిర ప్రసాద్ తనిఖీ
- పీ.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాట్ల పరిశీలన
- స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతపై ఆరా
- లెక్కింపు ప్రక్రియపై సందేహాలను శిక్షణలో నివృత్తి చేసుకోవాలని సూచన



విశాఖపట్నం, రాజధాని వాయిస్ జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అధికారులు చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పరిశీలించారు. పీ.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లను సందర్శించి అక్కడి సదుపాయాలను తనిఖీ చేశారు. ఎన్నికల ప్రక్రియలో కీలకమైన ఓట్ల లెక్కింపు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. కళాశాలలో ఏర్పాటు చేసిన లెక్కింపు కేంద్రాల నిర్వహణ, గదుల కేటాయింపు, ఓట్ల లెక్కింపునకు అవసరమైన సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల సామగ్రి భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ చేసి భద్రతా ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.లెక్కింపు విధుల్లో పాల్గొనే సిబ్బంది తమకు కేటాయించిన బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే శిక్షణ కార్యక్రమంలోనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం ప్రతి దశను జాగ్రత్తగా నిర్వహించాలని, విధుల్లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని స్పష్టం చేశారు.ఓట్ల లెక్కింపు సమయంలో అనుసరించాల్సిన విధానాలు, ఎన్నికల నియమావళి, అధికారుల బాధ్యతలపై సిబ్బంది అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. శిక్షణలో అందించే సూచనలను పూర్తిగా అర్థం చేసుకుని విధులకు సిద్ధం కావాలని చెప్పారు. లెక్కింపు కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా చర్యలు అందుబాటులో ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని హరేంధిర ప్రసాద్ సూచించారు. ముందస్తు ఏర్పాట్లలో లోపాలు లేకుండా చూసుకోవాలని, విధుల నిర్వహణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేలా పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఎన్నికల కౌంటింగ్ వేళ కఠిన ఆంక్షలు

- అనకాపల్లి సబ్ డివిజన్ పరిధిలో నిషేధాజ్ఞలు
- అనుమతి లేకుండా విజయోత్సవ ర్యాలీలకు వీల్లేదు
- బాణసంచా, అధిక శబ్దాలతో కూడిన సంగీతంపై నిషేధం
- నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు
తప్పవన్న డీఎస్పీ నరసింహారావు



అనకాపల్లి, రాజధాని వాయిస్ : ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో అనకాపల్లి సబ్ డివిజన్ పరిధిలో పోలీసులు కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నారు. రెండో సాధారణ ఎన్నికలు--2026లో భాగంగా జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా ముగియగా, నవంబర్ 7న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ ప్రక్రియ సజావుగా సాగడంతో పాటు ఫలితాల అనంతరం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు డీఎస్పీ పి.వి.వి. నరసింహారావు వెల్లడించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో పోలీసు చట్టంలోని 30వ సెక్షన్, భారతీయ నాగరిక భద్రతా సంహితలోని 163వ సెక్షన్ ప్రకారం నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని డీఎస్పీ స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలు, బహిరంగ ప్రదేశాలు, ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలు, రాజకీయ పార్టీల కార్యకర్తలు గుంపులుగా గుమిగూడరాదని సూచించారు. ఎన్నికల ఫలితాల సమయంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.పోలీసు శాఖ ముందస్తు అనుమతి లేకుండా విజయోత్సవ ర్యాలీలు, ద్విచక్ర వాహన ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సభలు నిర్వహించడానికి వీల్లేదని హెచ్చరించారు. ఫలితాలు వెలువడిన తర్వాత పార్టీలు, అభ్యర్థుల అనుచరులు వీధుల్లో సంబరాలు నిర్వహించడం, ఇతరులకు ఇబ్బంది కలిగించేలా వ్యవహరించడం నిషిద్ధమని పేర్కొన్నారు. రహదారులపై, బహిరంగ ప్రదేశాల్లో బాణసంచా కాల్చడం, అధిక శబ్దాలు చేసే సంగీత వ్యవస్థలను వినియోగించడంపైనా నిషేధం విధించినట్లు వివరించారు.సామాజిక మాధ్యమాల ద్వారా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే సందేశాలు, ఇతర పార్టీలను కించపరిచే పోస్టులు పెట్టవద్దని డీఎస్పీ హెచ్చరించారు. వాట్సాప్, ఫేస్‌బుక్ తదితర వేదికలపై తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసినా, విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసినా నిఘా ఉంచి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై సైబర్ నేరాల కింద కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. పోలింగ్ ప్రక్రియ మాదిరిగానే ఓట్ల లెక్కింపు కూడా ప్రశాంతంగా ముగిసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డీఎస్పీ పి.వి.వి. నరసింహారావు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళి, పోలీసు ఆంక్షలను ఉల్లంఘించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

జెడ్పీటీసీ, ఎంపీటీసీ కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

- ఐదు రెవెన్యూ డివిజన్లలో కేంద్రాల ఏర్పాటు
- వేర్వేరు కళాశాలల్లో ఓట్ల లెక్కింపునకు సదుపాయాలు
- అధికారుల మధ్య సమన్వయానికి కలెక్టర్ ఆదేశాలు
- ఏర్పాట్లను వెల్లడించిన కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



కడప, రాజధాని వాయిస్ : జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. జిల్లాలోని ఐదు రెవెన్యూ డివిజన్ల పరిధిలో కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా అవసరమైన వసతులు కల్పించినట్లు వివరించారు. సంబంధిత మండలాలకు చెందిన ఓట్ల లెక్కింపు కోసం ముందుగానే కేంద్రాలను గుర్తించి ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. బద్వేల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని బి.కోడూరు, మైదుకూరు, శ్రీ అవధూత కాశీనాయన, బి.మఠం, గోపవరం, కలసపాడు, పోరుమామిళ్ల మండలాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కోసం బద్వేల్‌లోని అంబేద్కర్ గురుకులంలో కేంద్రాలను ఏర్పాటు చేశారు. జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ పరిధిలోని మైలవరం, దువ్వూరు, పెద్దముడియం, ప్రొద్దుటూరు మండలాలకు సంబంధించి జమ్మలమడుగులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు.కడప రెవెన్యూ డివిజన్ పరిధిలోని సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కడపలోని మౌలానా ఆజాద్ ఉర్దూ విశ్వవిద్యాలయం పాలిటెక్నిక్ కళాశాలలో జరగనుంది. పులివెందుల రెవెన్యూ డివిజన్ పరిధిలోని లింగాల, పులివెందుల, వేముల, వేంపల్లె మండలాలకు సంబంధించి పులివెందులలోని రమణప్ప సత్రం, జెడ్పీ ఉన్నత పాఠశాలలో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా మండలాల ఎన్నికల లెక్కింపునకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. రాజంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని నందలూరు, రాజంపేట, టి.సుండుపల్లి, వీరబల్లి మండలాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కోసం రాజంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఐదు రెవెన్యూ డివిజన్లలో కేంద్రాల ఏర్పాటు పూర్తికావడంతో కౌంటింగ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులు దృష్టి సారించారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు, విధుల నిర్వహణలో సమన్వయం వంటి అంశాలను పర్యవేక్షిస్తున్నారు.ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి విభాగం తనకు కేటాయించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని, పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కౌంటింగ్ ప్రక్రియలో నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులకు తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఎన్నికల లెక్కింపు సజావుగా పూర్తయ్యేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

విద్యుత్ సరఫరా విస్తరణకు చర్యలు

- చింతల చెరువు, జగయ్యపేట, పాలగుప్తంలో పనులు
- ఎల్‌టీ విద్యుత్ లైన్ల విస్తరణ చేపట్టిన సిబ్బంది
- క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న పనులు
- ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలే లక్ష్యం



జగయ్యపేట రాజధాని వాయిస్ ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు ఏపీఈపీడీసీఎల్ అధికారులు చర్యలు చేపట్టారు. చింతల చెరువు, జగయ్యపేట, పాలగుప్తం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా సౌకర్యాన్ని విస్తరించేందుకు సిబ్బంది ఎల్‌టీ విద్యుత్ లైన్ల పొడిగింపు పనులు చేపడుతున్నారు. ఆయా ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే దిశగా క్షేత్రస్థాయిలో పనులు కొనసాగుతున్నాయి. విద్యుత్ లైన్ల విస్తరణ ద్వారా మరిన్ని ప్రాంతాలకు సరఫరా సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావడమే ఈ పనుల ప్రధాన ఉద్దేశం. స్థానిక అవసరాలకు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు సిబ్బంది కృషి చేస్తున్నారు. ఇందుకోసం అవసరమైన పనులను దశలవారీగా చేపడుతున్నారు.చింతల చెరువు ప్రాంతంతో పాటు జగయ్యపేట, పాలగుప్తంలోనూ విద్యుత్ లైన్ల ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయి. విద్యుత్ స్తంభాలు, లైన్ల విస్తరణకు సంబంధించిన క్షేత్రస్థాయి పనుల్లో సిబ్బంది నిమగ్నమయ్యారు. సరఫరా వ్యవస్థను మరింత విస్తరించడం ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం కలగనుంది.విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించడంతో పాటు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం విద్యుత్ సంస్థల ప్రధాన లక్ష్యంగా ఉంది. ఈ నేపథ్యంలో ఏపీఈపీడీసీఎల్ సిబ్బంది సంబంధిత ప్రాంతాల్లో పనులను పర్యవేక్షిస్తూ ముందుకు సాగుతున్నారు. విద్యుత్ వ్యవస్థ అభివృద్ధికి క్షేత్రస్థాయి పనులు కీలకంగా మారాయి. విద్యుత్ లైన్ల విస్తరణ పనులు పూర్తయితే ఆయా ప్రాంతాల్లో సరఫరా సౌకర్యం మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు సంస్థ క్షేత్రస్థాయిలో చేపడుతున్న చర్యలు ఉపయోగపడనున్నాయి. పనుల పురోగతికి అనుగుణంగా విద్యుత్ మౌలిక సదుపాయాల విస్తరణ కొనసాగనుంది.

విద్యుత్ సరఫరా వ్యవస్థపై క్షేత్రస్థాయి పరిశీలన



ఉండి, రాజధాని వాయిస్ ఉండి 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి సరఫరా అందిస్తున్న 33 కేవీ ఉండి విద్యుత్ మార్గాన్ని ఏపీఈపీడీసీఎల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం ఉండి విద్యుత్ ఉపకేంద్రాన్ని 33 కేవీ ఉండి--యెండగండి విద్యుత్ మార్గానికి అనుసంధానం చేసి విద్యుత్ సరఫరా అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో సరఫరా వ్యవస్థ పనితీరును పరిశీలించేందుకు డైరెక్టర్ క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన దృష్టి సారించారు. ఉండి విద్యుత్ ఉపకేంద్రానికి ప్రస్తుతం ఉన్న అనుసంధాన వ్యవస్థను పరిశీలించి, సరఫరా సామర్థ్యం, నిర్వహణకు సంబంధించిన అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను బట్టి చేపట్టాల్సిన పనులను గుర్తించారు.ఉండి--యెండగండి 33 కేవీ విద్యుత్ మార్గం ద్వారా ఉపకేంద్రానికి సరఫరా అందుతున్న నేపథ్యంలో వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహించాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. సరఫరా మార్గంలో తలెత్తే సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని డైరెక్టర్ సూచించారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థలో నాణ్యత, స్థిరత్వం పెంపొందించేందుకు అవసరమైన పనులపై సమీక్షించారు.క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించిన అంశాల ఆధారంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను త్వరితగతిన అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల అమలులో జాప్యం లేకుండా చూడాలని, విద్యుత్ సరఫరాకు ఆటంకాలు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన సాంకేతిక చర్యలను సమన్వయంతో చేపట్టాలని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపరిచి వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఉండి విద్యుత్ ఉపకేంద్రానికి సరఫరా అందించే మార్గాన్ని పరిశీలించడం ద్వారా భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై స్పష్టత వచ్చినట్లు వెల్లడించారు. డైరెక్టర్ సూచనల మేరకు అవసరమైన చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు పేర్కొన్నారు.

బాణసంచా విక్రయాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి!

- భద్రతా నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు
- జనావాసాలకు దూరంగా బహిరంగ ప్రదేశాల్లోనే దుకాణాలు
- రెండు దుకాణాల మధ్య కనీసం 15 మీటర్ల దూరం ఉండాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు: ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి, రాజధాని వాయిస్ దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా విక్రయాలు, నిల్వల విషయంలో వ్యాపారులు తప్పనిసరిగా భద్రతా నిబంధనలు పాటించాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా హెచ్చరించారు. బాణసంచా తయారీ కేంద్రాలు, నిల్వ గోదాములు, తాత్కాలిక విక్రయ దుకాణాల వద్ద అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు నిర్వహించి నిబంధనల అమలును పర్యవేక్షించాలని సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులకు ప్రమాదం కలగకుండా వ్యాపారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.బాణసంచా నిల్వ చేయడం, విక్రయాలు నిర్వహించేందుకు సంబంధిత శాఖల నుంచి ముందస్తుగా తాత్కాలిక అనుమతులు, లైసెన్సులు పొందడం తప్పనిసరని ఎస్పీ తెలిపారు. అధీకృత అనుమతులు కలిగిన టోకు వ్యాపారుల వద్ద నుంచే బాణసంచా కొనుగోలు చేయాలని సూచించారు. నివాస ప్రాంతాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులకు దూరంగా పట్టణాలు, గ్రామాల శివార్లలోని ఖాళీ బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. రెండు దుకాణాల మధ్య కనీసం 15 మీటర్ల దూరం ఉండేలా చూడాలని, దుకాణాల నిర్మాణానికి అగ్నిని నిరోధించే ఆస్బెస్టాస్ లేదా ఇనుప రేకులను మాత్రమే ఉపయోగించాలని సూచించారు.ప్రతి బాణసంచా దుకాణం వద్ద అగ్నిప్రమాదాలను ఎదుర్కొనేందుకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచాలని ఎస్పీ ఆదేశించారు. తగినంత నీరు, పొడి ఇసుక బస్తాలు, అగ్నిమాపక పరికరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దుకాణాల వద్ద కొనుగోలుదారులు ఒకేసారి గుమిగూడకుండా క్రమపద్ధతిలో విక్రయాలు జరపాలని సూచించారు. ప్రమాద సూచనలు, భద్రతా జాగ్రత్తల వివరాలతో కూడిన హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా రవాణా వాహనాల్లో లేదా ప్రయాణికులు ప్రయాణించే వాహనాల్లో బాణసంచా తరలించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు.బాణసంచా నిల్వ గోదాముల్లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ ప్రమాదాలు జరగకుండా సురక్షితమైన విద్యుత్ వైరింగ్ ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. అగ్నిప్రమాదాలను ముందుగానే గుర్తించేందుకు అగ్ని హెచ్చరిక వ్యవస్థలు ఏర్పాటు చేయడంతో పాటు అత్యవసర సమయాల్లో బయటకు వెళ్లేందుకు ప్రత్యేక ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు ఉండాలని తెలిపారు. లైసెన్సు గడువు ముగిసిన తర్వాత మిగిలిపోయిన బాణసంచాను ఇళ్లలో లేదా జనావాసాల్లో నిల్వ చేయడం నిషిద్ధమని పేర్కొన్నారు. మిగిలిన సరుకును తప్పనిసరిగా అధీకృత గోదాముల్లోనే భద్రపరచాలని వ్యాపారులకు సూచించారు.అనుమతులు లేకుండా బాణసంచా నిల్వ చేసినా, జనావాసాల్లో విక్రయాలు నిర్వహించినా, అగ్నిప్రమాద నివారణ చర్యలు పాటించకపోయినా బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తుహిన్ సిన్హా హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. పండుగ వేళ వ్యాపారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తుందని తెలిపారు. వ్యాపారులు నిబంధనలను పాటించి, ప్రజలు కూడా భద్రతా సూచనలు అనుసరిస్తూ దీపావళి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ కోరారు.

60వ డివిజన్ కార్పొరేటర్ ఎలుక ధనలక్ష్మి మర్యాదపూర్వక భేటీ

తన విజయానికి సహకరించిన మాదల చైతన్యకు కృతజ్ఞతలు తెలిపిన ఎలుక ధనలక్ష్మి



గుంటూరు,రాజధాని వాయిస్ గుంటూరు నగరపాలక సంస్థ 60వ డివిజన్ కార్పొరేటర్‌గా ఘన విజయం సాధించిన ఎలుక ధనలక్ష్మి శుక్రవారం తన విజయానికి సహకరించిన జనచైతన్య గ్రూప్ అధినేత, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మాదల చైతన్యను మర్యాదపూర్వకంగా కలిశారు. జేకేసీ కాలేజ్ రోడ్డులోని చైతన్య మీడియా సొల్యూషన్స్ కార్యాలయంలో ఆయనను కలిసి మొక్కను అందజేసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భం గా మాదల చైతన్య ఎలుక ధనలక్ష్మికి ఘన విజయం సాధించినం దుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల్లో మహిళలకు పెద్దపీట వేసి, రాజకీయాల్లో వారికి సముచిత ప్రాధాన్యత కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యా ణ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మహిళలకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించడం ద్వారా వారి నాయకత్వ సామర్థ్యాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వ నిర్ణయం అభినందనీయమని ఈ సంద ర్భంగా పేర్కొన్నారు.

ఆర్యభట్ట మెంటల్ ఎబిలిటీ టెస్ట్ లో మెరిసిన వివేకానంద స్కూల్ విద్యార్థులు



పిడుగురాళ్ల.నవంబర్ 6 రాజధాని వాయిస్ : పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఎదురుగా గల వివేకానంద స్కూల్ విద్యార్థులు ఈ అబ్యాస్ హైదరాబాద్ వారు నిర్వహించిన ఆర్యభట్ట మెంటల్ ఎబిలిటీ టెస్ట్ లో రాష్ట్ర స్థాయిలో అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. రాష్ట్రస్థాయిలో మూడవ తరగతి నుంచి సకినాల ఆరాధ్య వందకి 96 మార్కులతో రెండో ర్యాంకు సాధించింది.6 తరగతి నుంచి నూతక్కి గణేష్ వందకి 98 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ ని సాధించారు. పట్టణం లోనే రీజనింగ్ బోధిస్తున్న ఏకైక పాఠశాల వివేకానంద స్కూల్ కావడం విశేషం.ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులకు వివేకానంద స్కూల్ డైరెక్టర్ రామకృష్ణ మాస్టర్, ప్రిన్సిపల్ సుప్రియ, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంట పొలాలు పరిశీలించిన అధికారులు



రాజుపాలెం.నవంబర్ 6 రాజధాని వాయిస్: మండలంలోని నెమలిపురి గ్రామంలో మురుస తుఫాన్ కీ గురైన వరి పొలాలను నరసరావుపేట డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం. నాగేష్, పి.వి. సత్య గోపాల్, పిడుగురాళ్ల ఏడిఏ కృష్ణదేవరాయులు, మండల వ్యవసాయాధికారి పి. వెంకట నర్సయ్య పొలాల్లో విస్తృతంగా పర్యటించి దెబ్బతిన్న పంటను పరిశీలించారు.ఈ సందర్భంగా వరి పంట నష్ట నివారణకు రైతులకు క్రింది సూచనలు చేశారు. నేలకొరిగిన వరి పైరును వెంటనే పైకి లేపి, చిన్న చిన్న కట్టలుగా కట్టుకోవాలి.కోతకు సిద్ధంగా ఉన్న ముదురు పైరుకు గింజలు రాలిపోకుండా, త్వరగా గట్టిపడటానికి 3 శాతం ఉప్పు ద్రావణాన్ని 10 లీటర్ల నీటికి 300 గ్రాముల ఉప్పు పిచికారీ చేయాలని తెలిపారు.ప్రకృతి వైపరీత్యాల వేళ రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, శాస్త్రవేత్తల, అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తే పంట నష్టాన్ని సమర్థవంతంగా అధిగమించవచ్చని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైతులు,వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

కడప జడ్పీ చైర్మన్ పదవి ఎవరిని వరించేనో?



(కడప ప్రతినిధి /నవంబర్ 6 రాజధాని వాయిస్ కడప జడ్పీ చైర్మన్ రైస్ లో కమలాపురం సీనియర్ నాయకుడు కొత్త నరసింహారెడ్డి ఒకవైపు జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అన్న కుమారుడు రాకేష్ రెడ్డి మరోవైపు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు కూటమి పొత్తు ధర్మంలో భాగంగా కడప జడ్పీ చైర్మన్ పదవిని బిజెపి నేత ఆదినారాయణ రెడ్డి గట్టిగా ఆశిస్తూ తన ప్రయత్నాలు తను సాగిస్తున్నారు సీనియర్ నేతగా ఉంటూ ఇది మారు తప్పకుండా తనకు జడ్పీ చైర్మన్ పదవి ఇవ్వాలంటూ కొత్త నరసింహారెడ్డి మరోవైపు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు మరి ఎవరి ప్రయత్నాలు ఎంత మేరకు ఫలిస్తాయి అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అయితే మరోవైపు చైర్మన్ పదవి తమదేనంటూ ఇరు వర్గాల వారు కూడా ధీమాగా ఉంటున్నారు తాజాగా కమలాపురం ఎమ్మెల్యే పుట్ట కృష్ణ చైతన్య రెడ్డి తన తండ్రి అయిన కొత్త నరసింహారెడ్డి తో కలిసి లోకేష్ బాబు కలిసి చైర్మన్ పదవిని కోరినట్లు సమాచారం మరోవైపు బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కూడా ఇదే విషయమై తమ పార్టీ పెద్దల వద్ద గట్టిగానే ప్రయత్నాలు చేసినట్లు కూడా వినిపిస్తోంది.ఒకటి రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటించనున్న అధిష్టానం.జడ్పీ చైర్మన్ పదవిని ఆశించిన బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సోదరుని కుమారుడు రాకేష్ రెడ్డి బిజెపి పెద్దల వద్ద కూడా గట్టిగా సిఫారస్ చేయాలనీ కోరినట్లు సమాచారం. మరోవైపుసీనియర్ టిడిపి నేత పుత్తా నరసింహా రెడ్డి కి జడ్పీ చైర్మన్ పగ్గాలు అప్పగిస్తే పార్టీని జిల్లాలో బలపరిచే దిశగా కొత్త నరసింహారెడ్డి అధిష్టానం వద్ద గట్టిగా చెప్పినట్లు తెలుస్తోంది.

కాపు భవన మంజూరుకు సహకరించిన నేతలకు బలిజ సంఘం కృతజ్ఞతలు



బద్వేలు నవంబర్ 6 రాజధాని వాయిస్ బద్వేల్ పట్టణంలో బలిజ సంఘం అధ్యక్షులు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బలిజ సంఘం నేతలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో అత్యధికంగా ఉన్న సామాజిక వర్గాలలో కాపు సంఘం ఒకటని, కాపు సంఘం అభివృద్ధి కోసం తమ సంఘం నేతలు, నాయకులు, దాతల సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత 11 సంవత్సరాలుగా కాపు సంఘం భవన నిర్మాణం కోసం ప్రయత్నం చేస్తున్నామని, అది ఇటీవల సాకారమైందని సంతృప్తి వ్యక్తం చేశారు.దీనికి కారకులైన ప్రముఖ నాయకులు హరిప్రసాద్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి కాపు భవన మంజూరు కోసం సహకారం అందించారని, అలాగే స్థానిక ప్రముఖ నేతలు, నాయకులు సహకారం అందించారని తెలిపారు.వీరందరికీ బలిజ సంఘం తరఫున పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని, త్వరలో మరిన్ని సేవా కార్యక్రమాలు తమ నాయకులు, దాతల సహకారంతో అందిస్తామని వారు తెలిపారు.

శ్రీ చక్ర సిమెంట్ కార్మికుల హక్కులను చట్టబద్ధంగా సాధించుకుంటాం

వేతన బకాయిలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలి

నాలుగు నెలలుగా ఫ్యాక్టరీ మూతతో 400 కుటుంబాలు వీధిన పడ్డాయి



కారంపూడి.నవంబర్ 6 రాజధాని వాయిస్ : కార్మికుల హక్కులను కాలరాస్తూ ఫ్యాక్టరీని మూసివేయాలని చూస్తే సహించేది లేదని, కార్మిక చట్టాల ప్రకారం హక్కులను చట్టబద్ధంగా సాధించుకునేందుకు ఐక్యంగా పోరాడాలని ఆల్ ఇండియా సిమెంట్ ఫ్యాక్టరీస్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రావు పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా కారంపూడి మండలంలోని శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ నాలుగు నెలలుగా మూతపడటంతో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై శుక్రవారం ఫ్యాక్టరీ గేటు వద్ద కాంట్రాక్ట్ వర్కర్స్, పర్మినెంట్ వర్కర్స్, ఆఫీసర్స్ కార్మికులతో ఏఐటీయూసీ నాయకులు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మాచర్ల నియోజకవర్గ ఏఐటీయూసీ కార్యదర్శి మిద్దెపోగు బాబురావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మోహన్ రావు మాట్లాడుతూ ఫ్యాక్టరీ నష్టాల్లో ఉందనే సాకుతో కార్మికులను రోడ్డున పడేయాలని యాజమాన్యం చూస్తోందని విమర్శించారు. వంద మందికి పైగా కార్మికులు పనిచేసే పరిశ్రమల మూసివేతకు చట్ట ప్రకారం ప్రభుత్వ అనుమతులు అవసరమని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు సైతం చట్టపరమైన హక్కులు ఉన్నాయని, వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. యాజమాన్యం వివిధ కారణాలు చెబుతూ కార్మిక సంఘాలతో సమావేశాలకు హాజరుకాకుండా తప్పించుకుంటోందని విమర్శించారు. ఈ నెల 18న ఫ్యాక్టరీను రాష్ట్ర లేబర్ కమిషనర్ సందర్శించి యాజమాన్యం, కార్మికులతో సమావేశం కానున్నట్లు తెలిపారు. కార్మికుల కుటుంబాలు సైతం ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు చెల్లించకుండా, ఉద్యోగుల కుటుంబాల జీవనాధారాన్ని దెబ్బతీస్తున్న యాజమాన్య వైఖరిని అరికట్టాలన్నారు. జీతాలు లేక కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, విద్యార్థులకు బస్సు సౌకర్యం నిలిచిపోవడం కూడా వారి కుటుంబాలపై ప్రభావం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 400 కుటుంబాలు ఉపాధి కోల్పోయి వీధిన పడే పరిస్థితి ఏర్పడిందని, కార్మికులందరూ ఏఐటీయూసీ పోరాటానికి అండగా నిలవాలని కోరారు.సభాధ్యక్షుడు మిద్దెపోగు బాబురావు మాట్లాడుతూ, కార్మికులంతా ఐక్యతతో ముందుకు సాగి తమ శక్తిని యాజమాన్యానికి చూపించాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ, నాలుగు నెలలుగా కార్మికులు పోరాటం చేస్తున్నా యాజమాన్యం మొండివైఖరి వీడటం లేదన్నారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అక్రమంగా జారీ చేసిన నోటీసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం బూటకపు హామీలకు కార్మికులు లొంగవద్దని సూచించారు.ఈ సమావేశంలో కార్మిక నాయకులు బాలయ్య, గాలిబ్, పర్మినెంట్ కార్మికుడు సాంబశివరావు తదితరులు మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణకు సమిష్టిగా పోరాడాలని అన్నారు. స్థానిక టీడీపీ నాయకులు చప్పిడి రాము, దొడ్డ వెంకటనారాయణ కార్మికుల పోరాటానికి సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్, పర్మినెంట్ కార్మికులు, ఫ్యాక్టరీ ఉద్యోగులు పాల్గొన్నారు

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్టమైన పోలీస్ బందోబస్తు: ప్రకాశం జిల్లా ఎస్పీ

గుర్తింపు కార్డులు కలిగిన అనుమతిపొందిన అభ్యర్థులు, ఏజెంట్లకు మాత్రమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతి

విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, బాణసంచా కాల్చేందుకు అనుమతి లేదు





ప్రకాశం జిల్లా నవంబర్ 6 రాజధాని వాయిస్ జిల్లా వ్యాప్తంగా రేపు శనివారం జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., గారు తెలిపారు. ఈ నేపథ్యంలో ఒంగోలులోని రైజ్ కాలేజీ, క్విజ్ కాలేజీలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఒంగోలులోని క్విజ్ కాలేజీలో 12 మండలాలకు, ఒంగోలు సమీపంలోని రైజ్ కాలేజీలో 13 మండలాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ నేపథ్యంలో రెండు కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, పరిసర ప్రాంతాలను పరిశీలించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాల్లోకి ఎన్నికల అధికారులు అనుమతించిన సిబ్బంది, అభ్యర్థులు, ఏజెంట్లను మాత్రమే నిబంధనల ప్రకారం గుర్తింపు కార్డులు, అనుమతి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం అనుమతించాలని, కౌంటింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని సూచించారు. ఆయా మండలాలకు సంబంధించిన అధికారులు, అభ్యర్థులు, ఏజెంట్లను వారికి కేటాయించిన కౌంటింగ్ కేంద్రాలు, ప్రదేశాలకు మాత్రమే పంపించాలని తెలిపారు. అభ్యర్థులు, ఏజెంట్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సైన్ బోర్డుల ద్వారా మార్గాలను సూచించాలని ఆదేశించారు.కౌంటింగ్ కేంద్రాల భవనాలు, స్ట్రాంగ్ రూమ్‌లు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, పరిసర ప్రాంతాల్లో భద్రతా లోపాలు లేకుండా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని, సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించి నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా పరిసరాలను పరిశీలించాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వెలుపల ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, వాహనాలను కేటాయించిన ప్రదేశాల్లోనే నిలిపేలా చర్యలు తీసుకోవాలని, అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, బెల్ హ్యాండ్స్ ద్వారా అక్కడికి వచ్చే వాహనదారులకు ఎప్పటికప్పుడు అవసరమైన సూచనలు అందిస్తూ, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం, ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ మొబైల్ బృందాలతో నిరంతర గస్తీ నిర్వహించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించి చట్టప్రకారం ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. కౌంటింగ్ అనంతరం గెలుపొందిన అభ్యర్థులు, వారి మద్దతుదారులు విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, డప్పు వాయిద్యాలతో ప్రదర్శనలు, బాణసంచా కాల్చడం, ప్రత్యర్థులపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, గుంపులుగా చేరి ఘర్షణలకు పాల్పడటం వంటి చర్యలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. 163 దీచీూూ సెక్షన్, పోలీస్ 30 యాక్ట్ అమలులో ఉన్నాయని ఎవరు గుమ్మి కూడ కూడదని తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలన్నారు.కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, బందోబస్తు ఏర్పాట్లలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని జిల్లా ఎస్పీ గారు స్పష్టం చేశారు.లిరైజ్ కాలేజీ కౌంటింగ్ కేంద్రానికి అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్. యుగంధర్ బాబు, క్విజ్ కాలేజీకి అడిషనల్ ఎస్పీ (క్రైమ్) సి.హెచ్. వెంకటేశ్వర్లు ఇన్‌చార్జులుగా ఉన్నారు. రైజ్ కాలేజీ వద్ద 404 మంది, క్విజ్ కాలేజీ వద్ద 454 మంది పోలీస్ సిబ్బందితో పాటు 119 మంది రిజర్వ్ ఫోర్స్ సిబ్బందిని బందోబస్తు విధులకు కేటాయించారు. మొత్తం ఆరుగురు డీఎస్పీలు, 19 మంది సీఐలు, 50 మంది ఎస్ఐలు, 900 మంది పోలీస్ సిబ్బందితో పాటు ఏపీఎస్పీ సిబ్బంది బందోబస్తు విధుల్లో పాల్గొననున్నారు.

తిరుపతి, శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల ఆధ్వర్యంలో గృహ ఆధారిత ఉపశమన సంరక్షణ ప్రాజెక్ట్ కార్యక్రమం

తిరుపతి నవంబర్ 6 రాజధాని వాయిస్ మంగళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గృహ ఆధారిత ఉపశమన సంరక్షణ కార్యక్రమం ఎస్వీ వైద్య కళాశాల రుయా ఆసుపత్రి చంద్రగిరిలోని మోడల్ రూరల్ హెల్త్ రీసెర్చ్ యూనిట్ ఐసిఎంఆర్ ప్రాజెక్ట్ ఐ సి ఎం ఆర్ ప్రాజెక్ట్ న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడినదిఈ కార్యక్రమము 6 నవంబర్ 2026 నుండి 10 నవంబర్ 2026 వరకుఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు నిర్వహించబడునని ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య వైద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవి ప్రభు ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశము రోగికిలిఉపశమన సంరక్షణనులి లిఇంటికి చేరువ చేయడంలిప్రత్యుత్తరం ఇవ్వండి వైద్యలి లిపరంగా కావలసిన సహాయ సహకారాలు అందించడం, ఈ విధంగా రోగి మానసిక ఆవేదనకు కృంగిపోకుండా ఆఖరి క్షణాలలో తన యొక్క అమూల్యమైన గడిచిన జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ , తుది శ్వాస విడిచేంతవరకు, ఇంటి వద్ద వైద్యం అందించడం, అందుకు కావలసిన వైద్యము నర్సింగు, పారామెడికల్, సహాయ సహకారాలు అందించడం ఒక మంచి కార్యక్రమంగా దీని నిర్వహిస్తున్నామని రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డా.బి మనోహర్ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమాలను తిరుపతిలోని తుడా క్వార్టర్స్, సచివాలయం వద్దనిర్వహిస్తున్నామని డాక్టర్ రోజారమణి ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్‌లిడాక్టర్ కె. రోజా రమణిప్రొఫెసర్, పాలియేటివ్ కేర్‌లి ఇన్‌చార్జ్ హెచ్ఓడిలి, నోడల్ ఆఫీసర్ చంద్రగిరిలి డాక్టర్ సిరిగిరి సునీత,పరిశీలకుడులిడాక్టర్ పి. షణ్ముగప్రియరీజినల్ ఫెసిలిటేటర్, సౌత్ ఇండియా, పాలియం ఇండియా ట్రస్ట్.లిలితిరుపతి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ ఉమా, డాక్టర్ భువనేశ్వరి, ట్రస్ట్ సభ్యులు, నర్సింగ్ సిబ్బంది తదుతరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED AND OWNED BY PAGALA PURNA CHANDRA RAO. MUTUKURU (POST) DURGI MANDAL MACHERLA CONSTITUENCY. PALNADU DISTRICT.AP.DOOR N0 0-004 PINCODE 522612 PHONE NUMBER 9030343195. PRINTED AT SRI KANAKA BHARGAV OFF-SET PRINTERS. MAIN ROAD ANJANEYA COLONY REDDYPALEM GUNTUR 522009 ANDHRA PRADESH . EDITOR :PAGALA PURNA CHANDRA RAO
RNI NO :APTEL/2023/90201PHONE NUMBER : 9030343195.EMAIL. rajadhanivoicedaily@gmail.com